

విశాలాంధ్ర శ్రీకాకుళం

పేజి నెం. 9

శనివారం 1, నవంబర్, 2025

కామేశ్వరరావు సేవలు మరువలేనివి : సీపీఐ నాయకులు చాపర సుందర్‌లాల్

విశాలాంధ్ర - పలాస : శ్రీ లక్ష్మీ గణపతి చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షుడు మెట్ట కామేశ్వరరావు మృతి సంఘానికి తీరని లోటని సీపీఐ నాయకులు చాపర సుందర్ లాల్ అన్నారు. శుక్రవారం కెటి రోడ్‌లో నిర్వహించిన సంతాప సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరు వ్యాపారులకు ఎటువంటి సమస్య వచ్చిన కామేశ్వరరావు ముందు ఉండి పరిష్కరించే వారని గుర్తు చేశారు. తాళాసు రాజకుమార్, హెచ్. గణేష్, ఎ.కె. అనిల్ కుమార్, కె.సుందరరావు, కోరాడ తిరుమల రావు, రెల్ల నాగ రాజు,కె.బాబు రావు, కె.ఉదయ్ కుమార్, ఎస్.జోగా రావు, సయ్యద్ మొహమ్మద్, కె.కేశవ్ బెహారా, ఆర్.నాగేశ్వర్, ప్రిన్స్ టైలర్ భాస్కర్ బెహరా పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధనలో ఏఐటీయూసీ పాత్ర కీలకం

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవంలో పలువురు వక్తలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : కార్మిక హక్కుల కోసం నిరంతరం పనిచేసే కార్మిక సంఘం ఏ.ఐ.టి.యు.సి అని జిల్లా నాయకులు చిక్కాల గోవిందరావు, టి.తిరుపతి రావులు అన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ 106 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ నాయకులు గోవిందరావు ఏఐటియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక, వాణిజ్య రాజధాని ముంబాయి నగరంలో 1920 అక్టోబర్ 31 వ తేదీన "అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ "ఆవిర్భావించిందని తెలిపారు. స్వాతంత్ర్య సమర యోధులు బాల గంగాధర్ తిలక్, లాలా లజపతి రాయ్, జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్,ఎస్.ఏ. డాంగే, వి.వి.గిరి, ఇంద్రాజిత్ గుప్తా, ఏ.బి. బర్ధన్ లాంటి త్యాగ ధనులు, పోరాటయోధులు నిర్మించిన యూనియన్ అని గుర్తు చేశారు. దేశంలో అనేక కార్మిక చట్టాలు గాని హక్కులు గాని సాధించ బద్దాయంటే అది ఏఐటియుసి వల్లనే అని పోరాటాలను గుర్తు చేశారు. 8గంటల పని దినం, కనీస వేతన చట్టం, ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ యాక్ట్, గ్రాట్యుటీ యాక్ట్ తదితర చట్టాలు అన్ని రావడానికి కారణం కార్మిక పోరాటాలేనన్నారు. అన్ని పోరాటాలకు నాయకత్వం వహించింది ఏఐటియుసి అన్నారు. మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అప్పలరాజు, స్కూల్ స్వీపర్స్ యూనియన్ కార్యదర్శిటి. పార్వతి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న చట్టాలన్ని ప్రస్తుత పాలకులు తుంగలో తొక్కు తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అందులో భాగంగానే 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చేశారని, పని గంటలు పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. త్యాగాలు చేసి సాధించు కున్న చట్టాలన్ని అమలు కావాలంటే సమరశీల పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జె.గురుమూర్తి, ఏ.మణి, ఏ.గురు స్వామి, ఎన్. పార్ధసారధి, బి.అప్పలరాజు, షేక్ భాను, జి.శ్రీను, పద్మ, కమల, లక్ష్మి, సుజాత, మాధురి, కుమారి పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించండి

మాజీ మంత్రి డా. సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర - పలాస : మెంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన వరి పంట పొలాలను పరిశీలించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు డిమాండ్ చేశారు.శుక్రవారం పలాస మండలం కంబిరిగాం, కేదారిపురం తదితర ముంపు ప్రాంతాలను వైసీపీ నాయకులతో కలిసి సందర్శించారు. అనంతరం దానగోర గ్రామానికి చెందిన సవర లావణ్య వరద నీటిలో కొట్టుకు పోయిన ప్రాంతం, వరహాల గెడ్డను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద నీటిలో మునిగి మృత్యువాత పడిన సవర లావణ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయనతో పాటు మాజీ ఎంపిపి బత్తిన హేమేశ్వరరావు వైసీపీ మండల అధ్యక్షుడు దువ్వాడ రవి కుమార్ చినంచల ఎంపిటిసి బమ్మిడి దుర్యోధన కేదారిపురం సర్పంచ్ బోడసింగి ధనుంజయ వైసీపీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

తోటాడ సర్పంచ్‌గా ఉప సర్పంచ్ శ్రీనివాసరావు నియామకం

విశాలాంధ్ర - ఆమదాలవలస : తోటాడ ఉప సర్పంచ్‌గా వున్న బెండి శ్రీనివాసరావు సర్పంచ్‌గా నియమిస్తూ జిల్లా పంచాయతీ అధికారి కె. భారతి సౌజన్య ఉత్తర్వులు జారీ చేశారు. తోటాడ సర్పంచిగా కొనసాగిన మెట్ట శారద ఇటీవల ఉపాధ్యాయురాలుగా ఎంపికై సంతబొమ్మాళి మండలంలో బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఉద్యోగం రావడంతో సర్పంచ్ పదవికి మెట్ట శారద రాజీనామా చేశారు. ఆమె రాజీనామాతో ఆ పదవి ఖాళీ అయింది. దీంతో ఉప సర్పంచ్ గా కొనసాగుతున్న బెండి శ్రీనివా సరావు ను సర్పంచ్ గా నియమిస్తూ ఉత్తరువులను జారీ చేశారు. పంచాయతీ రాజ్ చట్టం 1994 సెక్షన్ 26(1) ప్రకారం ఈ నియామకం అధికారులు చేప ట్టారు. గ్రామపంచాయతీ పరిపాలన, అభివృద్ధి నిధుల వినియోగం లాంటి బాధ్యతలు అప్పగిస్తూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి దోహద పడాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులను ఎంపీడీవో మండల పంచాయతీ విస్తరణ అధికారి అందించారు. ఉత్తర్వులు అందుకున్న శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన స్థానిక ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవికుమార్ కు ధన్య వాదాలు తెలిపారు. అలాగే జిల్లా పంచాయతీ అధి కారి, డివిజనల్ పంచాయతీ అధికారి, మండల అభి వృద్ధి అధికారి, పంచాయతీ విస్తరణ అధికారికి కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్ర శేఖర్ కు శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మ కంతో సర్పంచిగా బాధ్యతలను అప్పగించారని గ్రామ అభివృద్ధికి తన తన వంతు కృషి చేస్తానని, గ్రామస్తులు సహకారం అందించాలని ఆయన కోరారు. శ్రీని వాసరావు నియామకం పట్ల టిడిపి నాయకులు బుడుమూరు సీతారాం, నీటి సంఘం అధ్యక్షుడు హనుమంతు బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కూన అమ్మాజీ వార్డు మెంబర్స్ తదితరులు తెలిపారు.

జూనియర్ కళాశాలలో యువజనోత్సవాలు

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం యువజనోత్సవాలను ప్రిన్సిపాల్ ఏ.మోహనరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు జానపద నృత్యాలు, జానపద గేయాలు, కథా రచన, కవితా రచన, ప్రసంగం పోటీ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రభుత్వ కళాశాలతో పాటు సంస్కాం భారతి, ఏపీ మోడల్ కాలేజ్, బాలకృష్ణ జూనియర్ కాలేజ్, బారువ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. మండలస్థాయిలో ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థులకు జిల్లాస్థాయి పోటీలకు పంపించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ సమైక్యతా దినోత్సవం" (రాష్ట్రీయ ఏక్తా దివస్) లో భాగంగా నివాళులు అర్పించిన డీఐజీ గోపినాథ్ జట్టి

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : దేశ సమైక్యత, ఐక్యత సమగ్రతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి, స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ నిర్మాణ శిల్పి, భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి, హెం మంత్రి స్వర్గీయ సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా, విశాఖపట్నం రేంజ్ పోలీసు కార్యాలయంలో "జాతీయ సమైక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్)" ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐజీ గోపినాథ్ జట్టి, పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యానంతరం దేశంలోని అనేక రాచరిక రాష్ట్రాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ పోషించిన అత్యంత కీలక పాత్ర దేశ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన చూపిన దారిలోనే మనం దేశ సమైక్యత, సమగ్రత, భద్రతను కాపాడటానికి అంకితభావంతో సేవ చేయాలని పోలీసు సిబ్బందిని పిలుపునిచ్చారు. తరువాత పోలీసు సిబ్బందితో కలిసి దేశ ఐకమత్యం, సమగ్రత, అంతర్గత భద్రతను కాపాడేందుకు అంకితమవుతామనే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. దేశ ప్రజలలో సమైక్యతా భావాన్ని మరింతగా పెంపొందించేందుకు కృషి చేస్తామని డీఐజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం మేనేజర్ బాల సూర్యారావు, ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ రూ.1,00,090 చెక్కును అందించిన ఎమ్మెల్యే ఎంజిఆర్

విశాలాంధ్ర - హిరమండలం/పాతపట్నం : శుక్రవారం పాతపట్నం మండలంలో గల చాకిపల్లి గ్రామానికి చెందిన బొమ్మలి సుహాషిణి ఫుడ్ పాయిజన్ అయినందువల్ల రిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆపరేషన్ చికిత్స నిమిత్తం పాతపట్నం నియోజక వర్గం శాసనసభ్యులు దృష్టికి రావడంతో ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా 1,00,090/-రూపాయిలు నిధులను నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాతపట్నంలోని టీడీపీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియజేశారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా నిధులు అందిస్తున్నారు..ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి మండల నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఘనంగా ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని, రాష్ట్రీయ ఏక్తా దివాస్ లో భాగంగా జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ క్రమంలో అదనపు ఎస్పీ కె.వి.రమణ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తరువాత, ఈ జయంతి వేడుకల్లో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞలో పేర్కొంటూ "దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి స్వయంగా అంకితమవుతానని, ఈ సందేశాన్ని తోటి వారందరిలో విస్తరింపచేయడానికి గట్టి కృషి చేస్తానని సత్యనిష్ఠతో ప్రతిజ్ఞ చేస్తున్నాను. సర్దార్ వల్లభాయ్ పటేల్ దార్శనికత, కార్యచరణ వల్ల లభ్యమైన నా దేశ ఏకీకరణ స్ఫూర్తితో నేను ఈ ప్రతిజ్ఞ చేస్తున్నాను. అంతేకాక, నా దేశ అంతర్గత భద్రతను పటిష్ట పరచడానికి నా తోడ్పాటును అందిస్తానని సత్యనిష్ఠతో తీర్మానం చేస్తున్నాను." ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి శ్రీనివాసరావు, ఏవో గోపినాథ్, డీఎస్పీ శేషాద్రి, ఆర్ఐ క్రిష్ణ ప్రసాద్, వివిధ విభాగాల పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని ఉక్కు మనిషి పట్ల గౌరవాన్ని తెలియజేశారు.

రిటైర్మెంట్ పొందిన హెడ్ కానిస్టేబుల్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : దీర్ఘకాలం పాటు జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహించి, రిటైర్మెంట్ పొందిన హెడ్ కానిస్టేబుల్ బొడ్డు శ్రీనివాసరావును జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సేవ అనేది సమాజ భద్రత కోసం నిరంతర పోరాటం అని, రిటైరైన సిబ్బంది చేసిన కృషి, నిబద్ధత,క్రమశిక్షణతో చేసిన సేవలు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ గుర్తిస్తాయని హెడ్ కానిస్టేబుల్ సేవలను జిల్లా ఎస్పీ కొనియాడారు.హెడ్ కానిస్టేబుల్ సేవలను గుర్తించి ఆయనకు ప్రశంసా పత్రం, జ్ఞాపికను జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల సమక్షంలో సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కెవి రమణ, ఆర్ఐ కృష్ణ ప్రసాద్, పోలీసు అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ కృష్ణ నాయుడు, ట్రెజరర్ భుజంగరావు, సబ్యులు జగదంబ పాల్గొన్నారు.

బుడితిలో జరిగిన దొంగతనాన్ని ఛేదించిన పోలీసులు

విశాలాంధ్ర - సారవకోట / నరసన్నపేట : నియోజకవర్గంలోని సారవకోట మండలం బుడితి గ్రామంలో ఈ నెల 28వ తేదీ అర్ధరాత్రి జరిగిన దొంగతనాన్ని పోలీసులు ఛేదించారు. నరసన్నపేట సి.ఐ, మరడాన శ్రీనివాసరావు శుక్రవారం సారవకోట పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ రావాడ దేవిశ్రీ ప్రసాద్, తీయల గోపి అనే ఇద్దరు స్నేహితులు చెడు వ్యసనాలకు బానిసలై ఈ నెల 28వ తేదీ అర్ధరాత్రి బుడితి గ్రామంలోని పెద్ద వీధిలో నిక్కు చెల్లమ్మ అనే వృద్ధురాలి ఇంటికి దొంగతనానికి వెళ్ళారు. నిద్రిస్తున్న చెల్లమ్మ యొక్క బంగారు చెవిదుద్దులు, ముక్కు బేసర్లు దొంగిలిస్తుండగా, చెల్లమ్మ, దేవిశ్రీ ప్రసాద్‌ను పోల్చటంతో ఆమెను చంపాలనే ఉద్దేశ్యంతో అక్కడ ఉన్న ఇనుప చువ్వతో చెల్లమ్మ గొంతులో బలంగా పొడిచి, ఆమె నుండి బంగారు ఆభరణాలు అపహరించుకొని పోయాడన్నారు. అయితే బుడితి జంక్షన్‌లో సారవకోట పోలీసులు ఇద్దరు దొంగలను పట్టుకొని, వారి నుండి బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ దొంగలపై సారవకోట ఎస్.ఐ, బి.అనిల్ కుమార్ కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా టెక్కలి డిఎస్పీ, డి.లక్ష్మణ రావు పర్యవేక్షణలో నరసన్నపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఎం.శ్రీనివాసరావు, సారవకోట ఎస్.ఐ, బి.అనిల్‌కుమార్, హెచ్.సి, వి.రమణ మూర్తి, కానిస్టేబుల్స్, జోగారావు, సత్య న్నారాయణ, గోపాలరావు తదితరులు చాకచక్యంగా కేసును ఛేదించి, దొంగలను పట్టుకున్నందుకు శ్రీకాకుళం ఎస్పీ, కె.వి.మహేశ్వరరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

పల్లెల సుందరీకరనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : ఆముదాల వలస నియోజకవర్గంలోని సరుబుజ్జిలి మండలంలోని మతలబుపేట గ్రామపంచాయతీలో గ్రామ అభివృద్ధి దిశగ మరో ముందడుగు వేస్తూ, కోటి 30 లక్షల రూపాయల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ కాలువలను ఆమదాలవలస శాసనసభ్యులు మరియు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని, మతలబుపేట గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పూర్తవడంతో గ్రామ ప్రజలకు ఎన్నో సంవత్సరాలుగా ఉన్న ఇబ్బందులు తొలగిపోయాయని ప్రతి ఇంటికీ సులభమైన రవాణా సౌకర్యం, శుభ్రమైన వాతావరణం కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యం" అని తెలిపారు. గ్రామంలోని ప్రజలు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేస్తూ, తమ గ్రామ అభివృద్ధికి తీసుకున్న చర్యలపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శివాల సూర్యం, జనసేన ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్, మండల అధ్యక్షులు అంబాల రాంబాబు, మండల కూటమి ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, సర్పంచ్, ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఈ రోడ్డుకు మోక్షమెప్పుడు..?

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : సరుబుజ్జిలి మండలంలోని యాసుర్లపేట గ్రామస్తులకు చినుకు పడితే వణుకు పుడుతుంది. రహదారిలో ద్విచక్ర వాహనం పై పయనించాలంటే ధర్యం చెయ్యాల్సిందే. కొన్ని సంత్సరాలుగా ఇబ్బంది పడుతున్నామని అభివృద్ధి కి దిక్సూచి అయిన కూటమి ప్రభుత్వంలో అయినా మా రోడ్డుకు మోక్షం కలిగించాలని స్థానిక నాయుకులు కోరుతున్నారు.

పారదర్శకంగా మన డబ్బులు.. మన లెక్కలు

విశాలాంధ్ర - మందస : గ్రామీణ మహిళా స్వయం శక్తి సంఘాలు అన్నింటికీ పంచ సూత్రాలు సక్రమంగా అమలవ్వడానికి, సంఘంలో ప్రతి సభ్యురాలుకి వారి సంఘంలో గల ఆర్థిక లావాదేవీల పట్ల పూర్తి అవగాహన ఉండడానికి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమము మండలంలో గల అన్ని గ్రామాలలోని స్వయం శక్తి సంఘాలు కూడా సక్రమంగా వినియోగించుకోవాలని వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు సూచించారు. శుక్రవారం బాలిగాం పంచాయతీలో గల వీరభద్ర గ్రామంలో మహిళా సంఘాలు ఐకమత్యంతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించుకున్నారు. ఈ విధంగా మండలంలో అన్ని గ్రామాల్లో తప్పనిసరిగా సమావేశాలు జరిపించుకోవాలని ఏ.పీ.ఎం. సంఘాలకు తెలియపరిచారు. అన్ని అర్హత గల సంఘాలకు కూడా మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవసరమైనంత రుణ సౌకర్యం కూడా కల్పించబడుతున్నట్లు వివరించారు. అన్ని సంఘాలకు అంతర్గతప్పులతోపాటు, బయోమెట్రిక్ విధానం ద్వారా సి.ఐ.ఎఫ్. రుణాలు, శ్రీనిధి ద్వారా అర్హతను బట్టి సంఘానికి ఎనిమిది లక్షల రూపాయలు మేరకు రుణం అందించబడుతున్నట్లు తెలిపారు. షెడ్యూల్ కులాలు, తెగలకు సంబంధించిన వారికి గతంలో ఇచ్చిన రుణాలు ఎవరైతే శతశాతం అప్పు తీర్చారో వారికి అర్హతను బట్టి వడ్డీ లేకుండా ఉన్నతి రుణాలు కూడా ప్రభుత్వం అందజేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వి.వో.ఏ. మోహిని, క్లస్టర్ కోఆర్డినేటర్ మీనాక్షి, గ్రామ సంఘం అధ్యక్షురాలు బి. శారద తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమైఖ్యతతోనే దేశాభివృద్ధి

విశాలాంధ్ర - కవిటి : జాతీయ సమైఖ్యతతోనే దేశాభివృద్ధి సాధ్యమని ప్రిన్సిపాల్ సింహాచలం నాయుడు అన్నారు. ఈ మేరకు శుక్రవారం కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ సమైకతా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ముందుగా వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ సమైక్యతా దినోత్సవం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం ఆయన చేసిన కృషి వలనే సువిశాలమైన భారతదేశం ఏర్పడిందని, ప్రజల్లో సమైక్యత, సోదరభావం ఆయన కృషేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పివో జె.పాపారావు, అధ్యాపకులు జి.విష్ణుమూర్తి, పి.హరి, కె.ఉగాది నాయుడు, డి.అనసూయ, బి.శ్రీనుబాబు, కె.కరుణ శ్రీ, డి.రమేష్, ఎల్.ఆనంద్, బి.అంజన, జనార్దన్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ సత్య సాయిబాబా మందిర ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - హిరమండలం : మండలకేంద్రమైన హిరమండలం మేజర్ పంచాయతీ దేవరశెట్టివీధిలో కొత్తగా నిర్మించిన భగవాన్ శ్రీ సత్య సాయి సేవ మందిరాన్ని శ్రీ సత్య సాయి సేవ సంస్థల రాష్ట్ర అధ్యక్షులు రఘుపాత్రుని లక్ష్మణరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో ఆనందకరమైన జీవనాన్ని గడపవచ్చునని అన్నారు. త్వరలోనే కంప్యూటర్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభించనున్నామని, అర్హులైన వారికి క్యారేజీల ద్వారా ఆహారాన్ని అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని భగవాన్ శ్రీ సత్యసాయి శత వర్ష జన్మదిన వేడుకలను ఘనంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడానికి తగు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నవంబర్ 13 నుండి 24వ తేదీ వరకు బాబా వారి పుట్టినరోజు వేడుకలు సందర్భంగా పుట్టపర్తి వచ్చే యాత్రికులకు ఉచిత వసతి, భోజనాలను ఏర్పాటు చేయనున్నామని అన్నారు. నాలుగు రాష్ట్రాల నుండి ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రి, ఉపరాష్ట్రపతి తదితరులు బాబా వారి దర్శనం కోసం రానున్నారని, శ్రీకాకుళం జిల్లా నుండి ప్రత్యేకించి నవంబర్ 21వ తేదీన ప్రత్యేక రైలును ప్రశాంతి నిలయానికి వస్తుందని, శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా పదివేల మంది భక్తులు పుట్టపర్తి వెళ్లే అవకాశం ఉందని ఆయన అన్నారు. లక్షలాది మంది భక్తులకు ఉచిత వసతి వైద్య సదుపాయాలను కల్పించుటకు గాను 9,000 మంది సేవాదళ్ సభ్యులచే సేవలను అందించనున్నామని ఆయన అన్నారు. వివిధ ప్రాంతాల నుండి బాబా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహా అన్నదాన ప్రసాదం నూతన మందిర ప్రారంభోత్సవం సందర్భంగా సుమారు 2000 మందికి అన్న ప్రసాదం అందజేశారు. గౌరవాధ్యక్షులు అందవరం వెంకట్ సురేష్ అందవరం బుచ్చి అబ్బాయి, ఊణ్ణ వెంకట్ రమణ, అందవరం అబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణతో మెడికల్ విద్యార్థులకు నష్టం

టెక్కలి నియోజకవర్గం వైకాపా ఇంచార్జి పేరాడ తిలక్

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణనతో నష్టం అని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ అన్నారు. సంత బొమ్మాళి మండలం చెట్ల తాండ్ర ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రభుత్వం ప్రవేటుపరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి కోటిసంతకాల సేకరణ కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. పిపిపి పేరుతో ప్రజలకు వైద్యం అందుబాటులోకి లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు. వైద్యశాలలో ఆరోగ్యశ్రీ సేవలో పూర్తిగా నిలిపివేశారని అన్నారు. విద్య, వైద్యాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైఎస్ఆర్సిపి నాయకులను అక్రమ అరెస్టు చేయడంపై దృష్టి పెట్టిందని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం తూట్లు పొడవుడమే కాకుండా, హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన చంద్రబాబు హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసగించారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు బి. మోహన్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు కోత.సతీష్, నక్క భీమారావు, మార్పు నాగభూషణరావు, మార్పు ఆశోక్ చక్రవర్తి, కే.ఇందిర, కె. కృష్ణారావు, తదితరులు ఉన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఆహార భద్రతా చట్టం 2006 ప్రకారం నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, లేనట్టయితే చర్యలు తప్పవని ఆహార భ ద్రత మరియు ప్రమాణాల విభాగం శ్రీకాకుళం అధికారి జి.శ్రీరాములు అన్నారు. మండలంలోని కేశవరావుపేట, కుశాలపురం లోని డిపార్ట్మెంటు స్టోర్స్, స్వీట్ షాపులు, రెస్టారెంట్లను శుక్రవారం ఆయన తనిఖీ చేసి కొన్ని ఆహార పదార్థాల శాంపిల్స్‌ను సేకరించి ప్రయోగశాలకు పంపించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ప్రతి నెల ఎంపిక చేసిన కొన్ని షాపులను తనిఖీ చేసి శాంపిల్స్ ను ల్యాబ్ కు, పంపిస్తున్నామన్నారు. ల్యాబ్ నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా ఆయా షాపులపై చర్యలు తీసుకుంటామన్నారు.

అత్యవసర పరిస్థితుల్లో మహిళకు రక్తదానం

విశాలాంధ్ర - టెక్కలి : మండలం నర్సింగిపల్లి గ్రామానికి చెందిన కె సాయమ్మ అనే మహిళ ఆరోగ్యం బాగోలేదని టెక్కలి జిల్లా హాస్పిటల్ కి వచ్చింది. వైద్య పరీక్షలు జరిపిన వైద్యులు ఆమె శరీరం లో రక్తం చాలా తక్కువగా వుందని, వెంటనే బి నెగెటివ్ రక్తం ఎక్కించాలని సూచించారు. అరుదుగా లభించే బి నెగెటివ్ రక్తదాతలు ఎవరు లేకపోవడంతో.. రక్త దాతల కోసం ఎదురుచూస్తున్నారని తెలుసుకున్న టెక్కలి అభయం సేవా సంఘం వాళ్ళు వెంటనే స్పందించి పలాస లో గణేష్ ప్రింటింగ్ ప్రెస్ అధినేత గోపినాథ్ పట్నాయక్ తో మాట్లాడి పలాస ప్రాణాదత బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో అరుదైన బి నెగెటివ్ రక్తం ను పేషెంట్ కి అందించినట్లు అభయం యువజన సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాస రావు తెలియజేసారు. ఇప్పటివరకు గోపినాథ్ పట్నాయక్ స్వచ్ఛందంగా అత్యవసర పరిస్థితుల్లో రోగులకు 57 సార్లు రక్తదానం చేసినట్లు ఆయన తెలియజేశారు. నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నేడు అతని పుట్టిన రోజు కావడం తో ప్రాణదాత బ్లడ్ బ్యాంక్ వాళ్ళు, అభయం సేవా సంఘం వాళ్ళు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

మహానాయకుల్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఒకరు

విశాలాంధ్ర - కొత్తూరు : ఆధునిక భారతదేశన్ని నిర్మించి నా మహానాయకుల్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఒకరు దేశ చరిత్రలో అత్యంత సంక్లిష్ట సమయములో విభజన పరిస్థితుల్లో ఆయన కృషి మరువలేనిది దేశ సమైక్యత కోసం ద్రఢముగా నిలబడిన తీరు ప్రశంసం అని స్థానిక శ్రీవేంకటేశ్వర డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ గేదల కృష్ణారావు అన్నారు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150జయంతి సందర్భంగా అయన ఒక కార్యక్రమం నిర్వహించారు బ్రిటిష్ పాలకుల కుయుక్తులతో ముక్కలు కాకుండా ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఏకం చేశారు సమైక్య భారత నిర్మాతగా ప్రధాన శిల్పిగ్గా కాకుండా చరిత్రలో నిలిచిపోయారు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాల ఆధ్వర్యంలో కొత్తూరు మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడాలి లో పటేల్ ఘనత ను తెలుపుతూ నినాదాలతో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పివో జి.మహేష్ కె.హరిప్రసాద్ అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

స్థాపితం:1952

విశాలాంధ్ర

తెలుగు జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను

కావాల్సిన ప్రాంతాలు :

కంచిలి, పాతపట్నం, జలుమూరు, సారవకోట, బూర్జ, పొందూరు, ఎచ్చెర్ల, లావేరు, జి.సిగడాం, గార, శ్రీకాకుళం కలెక్టరేట్, శ్రీకాకుళం రూరల్, శ్రీకాకుళం టౌన్.

సంప్రదించవలసిన వారు:

యస్.రమేష్, బ్యూరో చీఫ్, విశాలాంధ్ర, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం

సెల్: 7569642555

ఘనంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పలాస : పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. విద్యార్థి విద్యార్థినులతో ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.జె.వెంకట లక్ష్మి, ఎన్ఎస్ఎస్ కోఆర్డి నేటర్ డా.పి.మధు, సెల్ కోఆర్డినేటర్ డా.కె.గిరిజ, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ పి.వెంకటరమణ, సైన్స్ విభాగ అధ్యక్షులు ఎస్.శ్రీనివాస్ పట్నాయక్, లైబ్రేరియన్ బి. నరసింహులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

జాతీయ ఐక్యతా యాత్ర ఉత్తరాంధ్ర కన్వీనర్ శాసన సభ్యులు నడికుదిటి ఈశ్వరరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : సర్దార్ వల్లభాయ్ పటేల్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని జాతీయ ఐక్యత యాత్ర కార్యక్రమం ఉత్తరాంధ్ర కన్వీనర్ ఎచ్చెర్ల శాసన సభ్యులు నడికుదిటి ఈశ్వరరావు తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళావేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ పాల్గొన్నారు. ముందుగా సూర్యమహల్ కూడలి నుంచి సభ ప్రాంగణం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నడికుదిటి ఈశ్వరరావు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్"150వ జయంతి సందర్భంగా ఏక్తా యాత్ర ర్యాలీని నిర్వహించడమైనదని, సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు యువతకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. భారతదేశపు ఉక్కు మనిషి, ఏకీకృత భారత రూపశిల్పి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సర్దార్ పటేల్ పోషించిన అత్యంత ముఖ్యమైన పాత్ర భారతదేశ సంస్థానాల ఏకీకరణ, స్వాతంత్ర్య సమయంలో దేశంలో 565 చిన్న, పెద్ద స్వదేశీ సంస్థానాలు ఉండేవి, వీటికి భారతదేశంలో లేదా పాకిస్తాన్లో చేరడానికి లేదా స్వతంత్రంగా ఉండటానికి బ్రిటిష్ వారు అవకాశం ఇచ్చారని, హోంమంత్రిగా పటేల్ ఈ సంస్థానాలను భారత యూనియన్లో విలీనం చేసే కఠినమైన బాధ్యతను స్వీకరించారని, దాదాపు సంస్థానాలను విలీనం చేయగలిగారన్నారు. స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ ఏక్తా ర్యాలీ పెద్ద ఎత్తున నిర్వహించినట్లు చెప్పారు. భారత దేశానికి అఖండ రూపాన్ని ఇచ్చినందుకు ఆయనను ఓభారత దేశపు ఉక్కు మనిషిఓ బిరుదు పొందిన సర్దార్ వల్లభాయ్ ఆశయ సాధనకు ప్రధాని ఎన్నో సంస్కరణలు తీసుకువస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలో భారత్ ను అగ్ర స్థానంలో ఉండే విధంగా ప్రధాన మంత్రి ఎంతో కృషి చేస్తున్నట్లు వివరించారు. అందుకు మన అందరమూ తోడ్పాటు ఇవ్వాలని పిలుపునిచ్చారు. మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, వికసిత్ భారత్ (అభివృద్ధి చెందిన భారత్), ఆత్మనిర్భర్ భారత్ (స్వయం సమృద్ధి భారత్) లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ప్రతీ అంశంలోను భారత ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. యువత పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోయే యువజనోత్సవాల్లో కూడా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ లక్ష్యాలను చేరుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కృషి జరుగుతున్నట్లు గుర్తు చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వైస్ ఛాన్సలర్ ప్రొ. రజని మాట్లాడుతూ ఎవరూ చేయని 565 సంస్థానాలను దౌత్యం ద్వారా భారత దేశంలో విలీనం చేసినట్లు తెలిపారు. చదువుకున్న వారు విదేశాలకు వెళ్లకుండా భారత దేశం నిర్మాణానికి తోడ్పాటునివ్వాలన్నారు. మేరా యువ భారత్ శ్రీకాకుళం డిప్యూటీ డైరెక్టర్ వెంకట్ ఉజ్వల్ మాట్లాడుతూ జిల్లాలో మూడు ర్యాలీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇది మొదటి ర్యాలీగా తెలియజేస్తూ మిగిలిన రెండు ర్యాలీల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. రెండవ ర్యాలీని ఎచ్చెర్ల నియోజకవర్గంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో డిసియంఎస్ అధ్యక్షులు అవినాష్, బెజ్జిపురం స్వచ్ఛంద సంస్థ ప్రసాదరావు, చౌదరి తేజేశ్వరరావు ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కమ్మినాన చెన్నకేశవరావు, సెట్విస్ సిఈఓ అప్పలనాయుడు, ఐతం కళాశాల డీన్ విష్ణుమూర్తి, యన్ఎస్ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. దంతూలూరి వనజ, ఎన్సీసీ కేడెట్స్ వంగ మహేష్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, యన్ఎస్ఎస్, మహిళా కళాశాల విద్యార్థులు, మహిళా శిశు సంక్షేమ ఉద్యోగులు, స్కూలు విద్యార్థులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా క్రికెట్ కోచ్, శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, క్రికెట్ కోచ్, కుప్పాల శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. యంగ్ మెన్ క్రికెట్ అసోసియేషన్ (వై.ఎం.సి.ఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పుట్టిన రోజు కేక్‌ను కోచ్, శ్రీనివాసరావు కట్ చేసి, క్రికెట్ క్రీడాకారులకు అందచేశారు. అనంతరం వై.ఎం.సి.ఏ, సెక్రటరీ, గొద్దు చిట్టిబాబు కేక్‌ను కోచ్, శ్రీనివాసరావుకు తినిపించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ నరసన్నపేట క్రికెట్ కోచింగ్ సెంటర్ నుండి ఎంతో మంది క్రీడాకారులను తయారు చేసి, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రికెట్ క్రీడలో పాల్గొనేలా శిక్షణ ఇస్తున్న శ్రీనివాసరావుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైఎంసిఏ, మెంబర్, వారణాశి రమేష్, కబడ్డీ కోచ్, ఝూన్సీ, క్రీడాకారులు,చలపాక ఉమామహేశ్వరరావు, రాయల పాపారావు, గొద్దు సాయి, జోగారావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

గరీబుల గుండెల్లో చెరగని జ్ఞాపకం ఇందిరమ్మ

మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి

విశాలాంధ్ర - ఆమదాలవలస : గరీబీ హటావో నినాదంతో పేదరిక నిర్మూలన, సామాజిక సమానత్వం కోసం అహర్నిశలు కృషి చేసిన భారతదేశ మహోన్నత నాయకురాలు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని కాంగ్రెస్ సీనియర్ మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి అన్నారు. గేటు కూడలిలో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి 41 వ వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ విప్లవాత్మకమైన సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పదంలో నడిపించిన దర్శిని కురాలు ఇందిరా గాంధీ అని కొనియాడారు. భారతరత్న, భార తదేశ తొలి మహిళా ప్రధాని ఉక్కు మనిషిగా పేరు గాంచిన ఇందిరాగాంధీ ఆశయాలను నెర వేర్చేందుకు యువత ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నా జీ రావు అన్నారు. పేదల పక్షపాతి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంక్షోభాలను సవాళ్లు గా స్వీకరించి పోరాడి గెలిచిన మహిళా ప్రధాని అని మాజీ ఎంపీపీ బొడ్డేపల్లి గోవింద గోపాల్ అన్నారు. ఈ కార్యక్రమం లో లఖినేని నారాయణరావు, బసవ షణ్ముఖ రావు, బొడ్డేపల్లి రవికుమార్, లఖినేని సాయిరాం, బొత్స రమణ, గురుగుబెల్లి కృష్ణమూర్తి, దాలయ్య నివాళులు అర్పించారు.

ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - హిరమండలం : భారతదేశపు మొదట హోం శాఖామంత్రి, జాతి సమైక్య సారధి, నవభారత వారధి, గొప్ప దేశభక్తుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, రాజనీతిజ్ఞుడు, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవములు, హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తులగాపు కేశవరావు అధ్యక్షతన, పాతపట్నంనకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగిందిముందుగా పటేల్ చిత్రపటానికి జాతీయ నూలు పోగులు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు పటేల్ జీవిత చరిత్రపై వకృత్వ పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి ట్రస్టు తరుపున జ్ఞాపికలు బహుకరించారు. ఈ సందర్భంగా కేశవరావు రామరాజు మాట్లాడుతూ-భారతదేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, భారతదేశంలో 565 స్వతంత్ర సంస్థానాలు ఉండేవి. పటేల్ తన అసాధారణ దార్శినికత, మొక్కవోని ధైర్యం, అమోఘమైన దౌత్య నైపుణ్యంతో ఆ సంస్థానాలన్నింటినీ మన జాతీయ జెండా కిందకు చేర్చారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం బెజ్జిపుట్టుగ గ్రామంలో శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో కార్తీక మాసం సందర్భంగా అర్చకులు సత్యం స్వామి, రాజు స్వామి, రాజేష్ స్వామి ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త పొందల కుమారి కృష్ణారావు దంపతులచే సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామివారికి వేకువజాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంతో పాటు చుట్టూ పక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలను ఇక్కడ నుండి అలవర్చుకోవాలి

విశాలాంధ్ర - మెళియాపుట్టి : విద్యార్థి దశనుండే విద్యతో పాటు వివిధ రంగాలలో ప్రతిభను కనబరిచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ బోరవెల్లి చంద్రమౌళి అన్నారు. 2026 జనవరి 12వ తేదీన స్వామి వివేకానంద జయంతోత్సవం సందర్భంగా జాతీయ స్థాయిలో యువజన దినోత్సవంగా జరిపే కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, డివిఈఓ ఇంటర్మీడియట్ విద్య శ్రీకాకుళం వారి ఆదేశాల మేరకు మెళియాపుట్టి మండల కేంద్రంలో గల ఎస్‌డిఆర్‌ఆర్‌ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రమౌళి నేతృత్వంలో మండల స్థాయిలో శుక్రవారం నాడు యూత్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు, యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని ఆయన బోధనలతో యువతలో స్ఫూర్తినింపి, సామాజిక సేవకు ప్రాముఖ్యతను ఇవ్వడానికి మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి వివేకానంద బోధనలతో ముందుకు సాగి, పది మందికి ఆదర్శంగా నిలిచి వివేకానందున వలె జాతి గర్వించదగ్గ వ్యక్తులుగా ఉన్నత శిఖరాల అధిరోహించాలన్నారు. మెళియాపుట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాల, చాపర ఎస్ కే కే ప్రైవేట్ జూనియర్ కళాశాల, ఏకలవ్య జూనియర్ కళాశాల, పెద్దమడి రెసిడెన్షియల్ కళాశాల, మెళియాపుట్టి కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు యూత్ ఫెస్టివల్ పోటీలలో భాగంగా ఫోక్ డాన్స్, సాంగ్స్, పోయెట్రీ రైటింగ్, స్టోరీ రైటింగ్, పెయింటింగ్, డిక్లమేషన్, సైన్స్ మేల తదితర పోటీలను నిర్వహించారు. విజేతలు వీరే : స్టోరీ విభాగంలో ఎస్. శృతి ఎస్ కే కళాశాల చాపర, పెయింటింగ్ విభాగంలో ఓ. అఖిల కేజీబీవీ మెళియాపుట్టి, డిక్లమేషన్ విభాగంలో కేజీబీవీ నుండి దీపిక జెన్న, ఫోక్ డాన్స్ విభాగంలో ప్రియాంక, భవిష్య టీం జీజే కాలేజ్ మెళియాపుట్టి, పెయింటింగ్ విభాగంలో అభిగాల్ సబర్, జీజే కాలేజ్ మెళియాపుట్టి, సైన్స్ మెల నుండి కాళీ ప్రసాద్ మహి, జి జె కాలేజ్, మెళియాపుట్టి వారు ప్రథమ స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపల్ చంద్రమౌళి తెలిపారు. తఆయా విభాగాలలో గెలుపొందిన మండల స్థాయి విద్యార్థులకు జిల్లాస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. యూత్ ఫెస్టివల్ పోటీల కార్యక్రమంలో ప్రిన్సిపల్ చంద్రమౌళితోపాటు అధ్యాపకులు వైకుంఠరావు, మాధవరావు, సంజయ్ కుమార్, మాధురి, సంతోష్ కుమార్, రమణమూర్తి, నళిని, రోజా, కృష్ణకుమారి నరసింహమూర్తి, భూలోకరావు, భాస్కరరావు, వివిధ కళాశాల నుండి వచ్చిన అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు తదితరులు ఉన్నారు.

మాజీ ఎంపీపీ సీర సేవలు మరువలేనివి..

మాజీ మంత్రి గౌతు శివాజీ



విశాలాంధ్ర - మందస : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మందస మండలం మాజీ మండలాధ్యక్షులు సీర నాగేశ్వరరావు పార్టీ కోసం అహర్నిశలు శ్రమించారని ఆయన సేవలు మరువలేనివని పలాస నియోజకవర్గం ఎమ్మెల్యే గౌతు శిరీష, మాజీ మంత్రి గౌతు శివాజీ అన్నారు. శుక్రవారం మందస మండలం డిమిరియా గ్రామంలో మాజీ మండలాధ్యక్షులు నాగేశ్వరరావు 13వ వర్ధంతి సభ జరిగింది. ఈ సభలో నాగేశ్వరరావు శిలా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు ప్రజల కోసం టిడిపి పార్టీ కోసం కృషి చేశారని ఆయన మృతి ప్రజలకు పార్టీకి తీరని లోటుని అన్నారు. నాగేశ్వరరావు ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలాస నియోజకవర్గం టిడిపి నాయకులు, కార్యకర్తలతో పాటు నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ముస్లిం కుటుంబాల సంక్షేమమే కూటమి లక్ష్యం

విశాలాంధ్ర - ఆమదాలవలస : ముస్లిం కుటుంబాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీతాసాగర్ అన్నారు. గౌస్ బాబా జెండా పండుగలో పాల్గొని మాట్లాడారు. ముస్లిం కాలనీలు అభివృద్ధికి ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవికుమార్ ఆధ్వ ర్యంలో ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. ముస్లిం కాలనీలకు ఆధునిక సౌకర్యాలు సదుపాయా లతో సిమెంట్ రహదారులు తోపాటు కాలవలు నిర్మా ణం చేపట్టనున్నట్లు వివరించారు. ముందుగా ముస్లిం కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే రవికుమార్ సూచనలతో తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు షేక్ మాలిక్ అబ్దుల్, ముస్లిం కుటుంబ సభ్యులతో పాటు సంపద రావు మురళీధర్ రావు, బోర గోవిందరావు, బోయిన సునీత, నాగళ్ళ మురళి తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

సమైక్య స్ఫూర్తి ప్రధాత పటేల్ : డీఎస్పీ వివేకానంద

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఐక్య భారతావనికి స్ఫూర్తి ప్రధాతగా సర్దార్ వల్లభాయి పటేల్ నిలుస్తారని డిఎస్పి వివేకానంద పేర్కొన్నారు. స్థానిక గాంధీ మందిరం స్వాతంత్ర సమరయోధులు సంఘ సంస్కర్తల స్మృతి వనంలో వల్లబాయిపటేల్ 150వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విగ్రహ సమర్పకులు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ జి.ఎస్.రామారావుతో కలిసి డిఎస్పి వివేకానంద, గాంధీ మందిర ప్రతినిధులు పటేల్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ స్ఫూర్తిని చాటిచెప్పడంలో పటేల్ కీలకపాత్ర పోషించారన్నారు. భారతదేశం ఐక్యంగా ఉండేందుకు సంస్థానాలను విలీనం చేయడంలో పటేల్ వ్యవహరించిన తీరు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. భావితరాలు స్వాతంత్ర్య స్ఫూర్తిని త్యాగధనుల ఆశయాలను తెలుసుకొనేలా గాంధీ మందిరం తీర్చిదిద్దారని డిఎస్పి కొనియాడారు. భారతావని పటేల్ త్యాగాలను నిరంతరం స్మరించుకుంటూ స్ఫూర్తి పొందుతుందని ఆయన చెప్పారు. అనంతరం అవధాన పండితులు పైడి హరనాధరావు పటేల్ గొప్పతనాన్ని కీర్తిస్తూ గేయాన్ని ఆలపించారు. గాంధీ మందిర ప్రతినిధులు డిఎస్పి వివేకానంద, జి.ఎస్.రామారావులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల ప్రముఖులు సురంగి మోహన్‌రావు, జామి భీమశంకర్, నిక్కు అప్పన్న, బరాటం లక్ష్మణరావు, నటుకుల మోహన్, చౌదరి రాధాకృష్ణ, కొంక్యాన వేణుగోపాల్, నక్క శంకరరావు, మహిబుల్లాఖాన్, పొన్నాడ రవికుమార్, గుత్తు చిన్నారావు, జి.నాగేశ్వరరావు, మెట్ట అనంతంభట్లు, శాస్త్రి, డాక్టర్ పైడి సింధూర, మణిశర్మ, మాధవి తదితరులున్నారు.

ప్రతి రైతుని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది

విశాలాంధ్ర - టెక్కలి : మెంథా తుఫాను లో నష్టపోయిన ప్రతి రైతుని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని టిడిపి మండల అధ్యక్షులు మరియు ఏఎంసి చైర్మన్ బగాది శేషగిరిరావు అన్నారు. మండలంలోని నర్సింగపల్లి పంచాయతీలో నష్టపోయిన పంట పొలాలని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతుకి న్యాయం జరిగే విధంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చె న్నాయుడు అడుగులు వేస్తున్నారని తెలిపారు. మండల పరిధిలో నష్టపోయిన రైతులు సంఖ్య వ్యవసాయ అధికారులు ద్వారా అంచనా వేసి త్వరలోనే నివేదిక పంపిస్తామని తెలిపారు. కింజరాపు అచ్చన్న ఉండగా రైతన్నలకు అన్యాయం జరగదు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పోలాకి షణ్ముఖరావు, దారపు లక్ష్మీనారాయణ, దారపు పాపారావు మరియు వ్యవసాయ నాయకులు విక్టర్ పాల్గొన్నారు.

కలియుగంలో ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరం

విశాలాంధ్ర - సంతబొమ్మాలి : కలియుగంలో ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరమని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్తలు, ప్రవచన కారులు యాలాల శ్రీనివాసరావు, బమ్మిడి విశ్వనాథం అన్నారు. కార్తిక మాసం సందర్భంగా శుక్రవారం సంతబొమ్మాలి మండలం రుంకు హనుమంతపురం గ్రామంలో బమ్మిడి విశ్వ నాథం అధ్యక్షతన సత్సంగసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్తీక మాసం విశిష్టత, మహత్యం వివరించారు. రామాయణం, మహాభారతం, భాగవతం, భగవద్గీత నేటి తరానికి ఔషధం లాంటివని, ప్రతి ఒక్కరూ నిరంతరం అధ్యయనం చేసి అందులో ఉన్న విశిష్టమైన గుణాలను, లక్షణాలను అలవర్చుకోవాలన్నారు. ప్రస్తుత యాంత్రిక సమాజంలో సత్సంగ సమావేశాలు ఎంతో అవసరమని అన్నారు. పవిత్రమైన కార్తీక మాసంలో ఈ గ్రామంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో శ్రేయస్కరమని, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించిన భక్తులకు, గ్రామస్తులకు వారు అభినందించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గరికయ్యస్వామి, మహిళలు భక్తులు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - కవిటి : ముంథా తుఫాను కారణంగా కురిసిన వర్షాలకు పొలాల్లో నిల్చిన నీరును చిన్న చిన్న కాలువలు తీసి నీటిని బయటకు పంపించి సస్య రక్షణ చర్యలు చేపట్టాలని ఏవో పి.శ్రీదేవి అన్నారు. ఈ మేరకు శుక్రవారం కొజ్జిరియా, కరాపాడు గ్రామాలలోని గ్రామ బృందాలు వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎకరాకు 15 కేజీల యూరియా,15 కేజీల పొటాష్ వేయాలని రైతులకు సూచించారు. పోడతెగులు నివారణకు ప్రోపికొనిజోల్ 2 ఎం ఎల్ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శివ, వ్యవసాయ సహాయకులు నిర్మల, సాయిచరణ్, రైతులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ సంస్కరణలు దేశానికే ఆదర్శం

విశాలాంధ్ర - టెక్కలి : ఇంద్ర గాంధీ సంస్కరణలు దేశానికి ఆదర్శమని కేంద్ర మాజీ మంత్రి డా కిల్లి కృపారాణి అన్నారు. భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 41వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక ఇందిరాగాంధీ కూడలిలో ఉన్న కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పటిలో మొదటి మహిళ ప్రధాని ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉండేవని అన్నారు. ఇందిరా గాంధీ పథకాలు ఎప్పటికీ ప్రజలు గుండెల్లో గుర్తుండిపోతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు కిల్లి రామ్మోహన్ నాయుడు, మాజీ డీసీసీ అధ్యక్షులు పేడాడ పరమేశ్వరరావు, కోట మధు, పొట్నూరు ఆనందరావు, టిబిజె గుప్తా, మాధవ్, కోట రమణ, గోరింట కృష్ణ, గోపి, జోగి హేమ, పంగ రమేష్, సతీష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాలు సేకరణ

విశాలాంధ్ర - మందస : మండలం పొత్తంగి గ్రామంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు నిరసనగా కోటీ సంతకాలు సేకరణ కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం జరిగింది. అనంతరం గ్రామ కమిటీల ఎంపిక జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దల్లి జానకిరెడ్డి, పార్టీ ఉపాధ్యక్షులు పుల్లారి పితాంబరం, రాష్ట్ర నాయకులు యస్ డిల్లీరావు, జిల్లా కార్యదర్శి అగ్గున్న సూర్యారావు, పార్టీ నాయకులు బత్తిని లక్షణ్, దున్న హరికృష్ణ, మడియా రామకృష్ణ, బెలమర జీవన్, గొరకల కేశవరావు, బోర గణపతి, ఇప్పిలి హరికృష్ణ, కర్రి జయరాం, తదితరులు పాల్గొన్నారు.

ఈ రోడ్డుకు మోక్షం లేదా...

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మండలం ముద్దాడ నుంచి రుప్పపేట, సెగిడిపేట మీదుగా కొయ్యానవానిపేట గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా తయారైంది. అసలే మట్టి రోడ్డు కావడంతో వర్షం పడిదంటే బురదగా మారి రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడ తున్నారు. మూడు రోజులుగా కురిసిన వర్షాలకు రోడ్డు మొత్తం పాడైంది. నడవడానికి కూడా వీల్లేని పరిస్థితిలో ఉండడంతో ప్రజలు నరకయాతన అనుభ విస్తున్నారు. రోడ్డు పరిస్థితిని మెరుగు పర్చాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

విశాలాంధ్ర - కవిటి : కవిటిలోని శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ప్రిన్సిపల్ పండి బిందుమాధవి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దేశ సమగ్రతకు, ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి గురించి ఆమె తెలిపారు. ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞ విద్యార్థులు అందరితో చేయించారు. భారతదేశ ఉక్కుమనిషిగా పేరుపొందిన వల్లభాయ్ పటేల్ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పివైజి పుట్టుగలో...

మండలంలోని పివైజి.పుట్టుగ ప్రాథమిక పాఠశాలలో జాతీయ సమైక్యత దినోత్సవం ప్రధానో పాధ్యాయుడు దేవదాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణంలో విద్యార్థులుచే మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోషి,విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్విజేలో...

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం కవిటి ఎస్విజే విద్యాసంస్థలు లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్విజె ఎన్ఎస్ఎస్ డిగ్రీ యూనిట్ 1,2 జూనియర్ కాలేజీ యూనిట్ విద్యార్థులు జాతీయ సమైక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ ప్రిన్సిపాల్ ఆర్. భాస్కర రావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర సమరంలో పటేల్ కీలక పాత్ర పోషించారు సర్దార్ గా ఉక్కుమనిషిగా పేరు గాంచారని, దేశ స్వరాజ్యంలో గాంధీ సిద్ధాంతాలు నమ్మి న్యాయవాది వృత్తిని వదిలి స్వరాజ్యంలో పాల్గొన్నారని తెలిపారు. స్వంతంత్ర అనంతరం నెహ్రూ మంత్రివర్గంలో తొలి ఉప ప్రధానిగా కీలక బాధ్యతాలు చేపట్టారని, దేశంలో ఆనాటి స్వదేశ సంస్థానాలు విలీనంలో సమర్థవంతంగా నిర్వ హించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జే.సంగీత, ఎస్విజె ఎన్ఎస్ఎస్ పిఓలు ఆర్. మహేష్, జి.జగన్నయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 2న జిల్లా బీసీ/ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నవంబర్ 2వ తేదీ (ఆదివారం)న గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీ- మెన్ శ్రీకాకుళం లో జరిగే సమావేశంలో, జిల్లా బీసీ/ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక జరగనుందని ఈ ఎన్నికకు పరిశీలకుడుగా వ్యవహరిస్తున్న ఈ సంఘ రాష్ట్ర సహాయ అధ్యక్షలు డా.దువ్వ చక్రపాణి తెలిపారు. ఈ కార్యక్రమానికి సంఘ రాష్ట్ర అధ్యక్షులు గుత్తుల వీర బ్రహ్మం, పి.భూషన్ రావు (స్టేట్ జనరల్ సెక్రటరీ), వై. శంకర్ రావు(స్టేట్ ట్రజరర్), కోణతాల గణేష్(జిల్లా అధ్యక్షులు అనకాపల్లి), బి.వి.వరప్రసాద్ (జనరల్ సెక్రటరీ అన్నకాపల్లి), ఎన్నికల అధికారి పి. రామచంద్ర రావు(లీగల్ అడ్వైజర్) హాజరవుతారని తెలియజేశారు. బీసీ /ఓబీసీ ఎంప్లాయిస్ అందరూ హాజరు కావలసిందిగా ఆయన కోరారు. జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటుతో పాటు డిసెంబర్ లో విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రం నందు జరగబోయే రాష్ట్ర స్థాయి కార్యక్రమం, మండల శాఖలను ఏర్పాటు, 2026 డైరీ లు, వాల్ కేలండర్ లు ముద్రణ తదితర అంశాలు చర్చిండం జరుగుతుందని డా. చక్రపాణి తెలిపారు.

ముమ్మరంగా కాలువలో పూడిక తీత

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో మెంథా తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలకు కాలువలో పూడికలు విపరీతంగా పేరుకు పోవడంతో మున్సిపల్ అధికారులు జేసిబితో పూడికలు తీశారు. శుక్రవారం కాశీబుగ్గ మూడు రోడ్ల జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్, లేబర్ కాలనీ, మోర్ శివాజీ నగర్, లేబర్ కాలనీ, రామకృష్ణ మార్గ్, మొగిలిపాడు తదితర ప్రాంతాల్లో జంగిల్ పనులు చేపట్టి కాలువలో పూడికలు తీశారు. పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ ఎన్ రామారావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో కాలువలో పూడికలు విపరీతంగా పేరుకుపోవడంతో జేసిబి సహాయంతో శుభం చేస్తున్నామని చెప్పారు. వీధి దీపాలు, వార్డుల్లో ఉన్న చిన్నపాటి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు.

రూ.18 లక్షల కోట్లు వ్యాపారం పూర్తి చేసిన కెనరా బ్యాంక్

విశాలాంధ్ర - నరసన్నపేట : పట్టణంలో కెనరా బ్యాంక్‌లో శుక్రవారం బ్యాంక్ సిబ్బంది ఆనందోత్సాహాల మధ్య వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్, గణేష్ మాట్లాడుతూ భారతదేశం మొత్తం మీద రూ.18లక్షల కోట్లు వ్యాపారం పూర్తి చేసుకుందని తెలిపారు. అలాగే గడిచిన మూడు నెలల్లో సుమారు రూ.4,777కోట్లు నికర లాభం ఆర్జించిందని అన్నారు. ఈ సంధర్భంగా బ్యాంక్ కస్టమర్ అయిన నేతింటి విశ్వేశ్వరరావుతో కేక్ కట్ చేయించారు. బ్యాంక్‌కు హాజరైన కస్టమర్లకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, రంజిత్, తవిటిరాజు, విమల, విజయ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచాలి

పిడియస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్ డిమాండ్

విశాలాంధ్ర - పలాస : రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మోటిక్ చార్జీలను తక్షణమే పెంచాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి యస్ యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పలాస సూది కొండలోని పిడిఎస్‌యు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలు ప్రభుత్వాలు పెంచడం లేదని రాష్ట్రంలో నిత్యవసర వస్తువు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని అన్నారు. హై స్కూల్ హాస్టల్ విద్యార్థులకు 1400, కాలేజీ హాస్టల్ విద్యార్థులకు 1600 రూపాయలు మెస్ చార్జీలు ఇస్తున్నారని, ఈ మెస్ ఛార్జీలతో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందదు.. కనుక పెరిగిన ధరలకు అనుగుణంగా నెలకు 3000 రూపాయలకు మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కాలంలో అనేక సంక్షేమ హాస్టల్ విద్యార్థులు అస్వస్థతలకు గురై అనారోగ్యం పాలవుతున్న పరిస్థితులు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతి హాస్టల్ లో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, నిర్వహణకు ప్రతి హాస్టల్ కు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న కుక్, కమాటి, వాచ్ మాన్ వంటి పోస్టు అన్నింటిని భర్తీ చేయాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యు నాయకులు విజయ్ ,ధనుంజయ్, భరత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా రాష్ట్ర పదవి జగన్మోహన్ రెడ్డి ఇచ్చినందుకు పార్టీ శ్రేయస్సు కోసం పాటుపడతా : మాధవరావు

విశాలాంధ్ర - పోలాకి : దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై అభిమానంతో నరసన్నపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు ధర్మాన కృష్ణదాస్ కోరిన మేరకు రాష్ట్ర యువజన జాయింట్ సెక్రెటరీగా నియమితులైనట్లు తోట మాధవరావు అన్నారు. ఈ మేరకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. పోలాకి మండలం చెల్లాయవలస తన స్వగ్రామ ములో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం జగన్మోహన్ రెడ్డి చేసిన సేవలు ప్రజలు ఎన్నడూ మర్చిపోరని పార్టీ నిజాయితీకి ప్రజలు కట్టుబడి ఉన్నారని అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం పాటుపడి 17 మెడికల్ కాలేజీలు తెస్తే కూటమి ప్రభుత్వము ఆ కాలేజీ లను ప్రవేట్ ఫర్మ్ చేయడము తగదని అన్నారు. మాయమాటలతో ప్రజలను మోసం చేసి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామని నిరుద్యోగులకు 20 లక్షలు ఉద్యో గాలు కల్పిస్తామని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెలకు 3000 ఇస్తామంటూ మహిళలకు నెలకు 1500 ఇస్తామంటూ హామీలు తో ప్రజలకు మోసం చేయడం చాలా అన్యాయమని ప్రజలు గ్రహిస్తున్నారని ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు.

కొత్తూరు బీజేపీ నూతన కార్యవర్గం ఇదే

దిశ నిర్దేశం చేసిన పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం

విశాలాంధ్ర - కొత్తూరు : మండల కార్యవర్గం తమ పరిధిలో పార్టీని పటిష్టం కోసం పని చెయ్యాలి అని బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. శుక్రవారం కొత్తూరు మండలం లో బీజేపీ మండల అధ్యక్షులు బుర దాస్కరరావు ఆధ్వర్యంలో మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తెజెస్వరరావు హాజరయ్యారు. ఈ సమావేశంలో మండల కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కొత్తూరు మండలం లో పార్టీ బలోపేతం దిశగా మండల కమిటీ సభ్యులు ను దిశా నిర్దేశం చేశారు. మండల కమిటీ లో ఒక అధ్యక్షుడు, ఇద్దరు ప్రధాన కార్యదర్సులు, ఆరుగురు ఉపాధ్యక్షులు,ఆరుగురు సెక్రటరీలు, ఒక కోశాధికారిని నియమించారు మండల కార్యవర్గ సమావేశం తరువాత ఆత్మనిర్భర్ భారత్ మండలానికి సంబంధించి మండల కమిటీ సభ్యులు తప్పకుండ స్వదేశీ వస్తువులును వాడాలని, మండలంలో తప్పకుండ స్వదేశీ సంబంధించి విస్తృత ప్రచారం చెయ్యాలి అని జిల్లా అధ్యక్షులు సిరిపురం అన్నారు నూతన కార్యవర్గం చేత ప్రతిజ్ఞ చేపించారు . ఈ మధ్యన వరల్డ్ హ్యూమన్ రైట్ ప్రొటెక్షన్ కమిషన్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ అవార్డు పొందిన బీజేపీ క్రియాశీలక కార్యకర్త జాన్ కటారికీ జిల్లా అధ్యక్షులు దుస్సాలువాతో సత్కరించారు... ఈ కార్యక్రమం లో పూర్వ జిల్లా కార్యదర్శి వలురౌతు ప్రసాద్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు చోడవరపు నరసింహామూర్తి మండల కమిటీ సభ్యులు, క్రియాశీలక సభ్యులు, కార్యకర్తలు హాజరయ్యారు.

ఘనంగా బీజేపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - టెక్కలి : భారతీయ జనతా యువ మోర్చా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టెక్కలి ఆయన స్వగృహం నుండి యువత ర్యాలీగా టెక్కలి రాయవలసలో స్వయంభుగా వెలసిన శ్రీశ్రీశ్రీ ఎండల మల్లికార్జున స్వామి వారిని యువతతో కలసి దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రావివలసలో బీజేపీ టెక్కలి మండల యువ నాయకులు భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి ని ఘనంగా స్వాగతం పలికి శాలువా తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శ్రీ సత్య సాయి బాబా ట్రస్ట్ లో 150 మందికి అన్నదాన కార్యక్రమం చేశారు. ఏబీవీపీ నాయకులు మరియు రాయవలస భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి బాబు రాయవలస సర్పంచ్ జగదీష్ సాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. టెక్కలి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ, యువ మోర్చా శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జల రాజు వెంకట్, జిల్లా కోశాధికారి అప్పలరాజు, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు పరమేష్, పార్టీ ఉపాధ్యక్షుడు నాగేంద్ర మరియు టెక్కలి యువ నాయకులు ఎర్ర శ్రీను, జోగి నాగరాజు, చందు, జానకి, రాయు, వెంకీ, రిత్విక్, తేజ, దుర్గ, రమేష్, శివ మరియు ఏబీవీపీ నాయకులు మదన్, మురళి, శ్యామ్, రుత్విక్ ఉన్నారు.

ఏఐపిఎఫ్ భిన్నమైనది.!

- ఏ పార్టీకి చెందినది కాదు - పాస్టర్ల సంక్షేమానికి కృషి చేస్తోంది

- జాతీయ కార్యదర్శి పి. జీవన్ కుమార్ స్పష్టం

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఇతరత్ర వ్యవస్థలతో పోల్చి చూస్తే ఆల్ ఇండియా ఫెడరేషన్ (ఏఐపీఎఫ్) అన్నింటికీ భిన్నమైనదని ఏఐ పిఎఫ్ వ్యవస్థాపకులు, జాతీయ కార్యదర్శి రెవ. పి. జీవన్ కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం శ్రీకాకుళం నగరంలో స్థానిక సత్యా నగర్ మెర్సీ చర్చిలో జిల్లా అధ్యక్షులు బర్నబాస్ బింకం అధ్యక్షతన జరిగిన ఏఐపిఎఫ్ శ్రీకాకుళం కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జాతీయ కార్యదర్శి పి. జీవన్ కుమార్ మాట్లా డుతూ దళారీ వ్యవస్థ లేకుండా భారంతో, ప్రార్థన పూర్వకంగా ముందుగా ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ (ఏపీపీఎఫ్) ఆవిర్భవిం చిందని, అనతి కాలములోనే ఏఐపీఎఫ్ గా ఆవిష్కరించబ డిందని తెలిపారు. సంపూ ర్ణంగా పరిచర్యలో ఉన్న వారికి అవకాశం ఉంటుందని వివరించారు. పాస్టర్ల పక్షాన జీవో నెంబర్ 34 కు కృషి చేసిన ఘనత ఏఐపీఎఫ్ కు దక్కిందన్నారు. పాస్టర్ల పైన, చర్చిలపైన పలు విధాలుగా ఎదురైన దాడులను ఖండిస్తూ, పోరాటం చేసిన వ్యవస్థగా ఏఐపిఎఫ్ ఎల్లప్పుడూ పని చేస్తుందని గుర్తు చేశారు. ఏఐపిఎఫ్ ఏ ఒక్క పొలిటికల్ పార్టీకి చెందినది కాదని, పాస్టర్ల సంక్షేమానికి సహకరించిన వ్యవస్థ అని పి. జీవన్ కుమార్ తెలియజేశారు. ఏఐపీఎఫ్ లో జిల్లాలో ఉన్న అన్ని మండ లాల పాస్టర్లు సభ్యులుగా చేరవచ్చునని, పిలుపు నిచ్చారు. ఫెలోషిప్ లకు వ్యతిరేకం కాదన్నారు. అనంతరం రాష్ట్ర, మరియు శ్రీకాకుళం జిల్లా కమిటీ ను ప్రకటించారు. ఈ సమావేశంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రెవ. డాక్టర్ సిహెచ్ జాన్సన్, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ రెవ. సునంద కుమార్, విశాఖ సెక్రెటరీ రెవ. మాణిక్యాలరావు, విశాఖ ట్రెజరర్ రెవ. పన్నీరు బాబు, ఎస్ఎంపిఎఫ్ నగర అధ్యక్షులు రెవ. డా. కే.డానియల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఒంపూరు రమేష్, కోశాధికారి మోజేష్, జిల్లా కోఆర్డినేటర్ కె.వి. సాల్మన్, వైస్ ప్రెసిడెంట్లు జార్జి ముల్లర్, రాడా విజయ్ కుమార్, అన్వేష్, కె. పీటర్ పాల్, శామ్యూల్ జాన్, ఆనంద్ పాల్ తదితరులు పాల్గొన్నారు. మొదటిగా జాతీయ కార్యదర్శి పి.జీవన్ కుమార్ కు శ్రీకాకుళం కమిటీ ఘనంగా సత్కరించారు.

అమర వీరుల త్యాగాలే దేశ సమగ్రతకు పునాది

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : అమర వీరుల త్యాగాలు దేశ ఐకమత్యం, సమగ్రతకు పునాది అని, వారి స్ఫూర్తి యువతకు ప్రేరణగా నిలవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఉద్ఘాటించారు. రాష్ట్రీయ ఏక్తా దివస్ అమర వీరుల వారోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నిర్వహించిన భారీ కొవ్వొత్తుల ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత పరిరక్షణలో అమరవీరుల త్యాగాలు కీలకమని, ఈ స్ఫూర్తితో యువత దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సమాజంలో పోలీసులు పాత్ర అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు.

పోలీసు సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటాం

జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన ఐక్యత మార్గం, అమర వీరుల త్యాగాలు దేశభక్తి వైపు నడిపిస్తున్నాయన్నారు. సమాజ భద్రత, దేశ ఐకమత్యం కాపాడడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని, పోలీసు శాఖ ఎల్లప్పుడూ సామాజిక ఐక్యతకు కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే గోండు శంకర్ మాట్లాడుతూ, అమర వీరుల త్యాగాల స్ఫూర్తి ప్రతి ఒక్కరికి దేశభక్తి, కర్తవ్య నిబద్ధతను నేర్పుతుందని తెలిపారు. అనంతరం వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం వద్ద నుంచి ప్రారంభమైన శాంతియుత ఈ ర్యాలీ డే అండ్ నైట్ జంక్షన్ వరకు కొనసాగింది. ర్యాలీ ముగింపు సందర్భంగా పాల్గొన్న అధికారులు డే అండ్ నైట్ కూడలి వద్ద మానవ హారంగా ఏర్పడి, కొవ్వొత్తులతో అమర వీరుల స్మారకార్థంగా మౌనం పాటించి నివాళులు అర్పించారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్, అదనపు ఎస్పీ కె.వి. రమణ, డీఎస్పీలు వివేకానంద, శేషాద్రి, సీఐలు, ఆర్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బడా కార్పొరేట్ల అభివృద్ధికే బలవంతపు భూసేకరణలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు రక్షణగా ఉన్న అన్ని చట్టాలను కూడా నిర్వీర్యం చేస్తూ అడవిని, లక్షల కోట్ల విలువచేసే అటవీ ఖనిజ సంపదను బడా కార్పొరేట్లకు అప్పజెప్పడానికి పూనుకుంటున్నారని, అందుకే బలవంతపు భూ సేకరణ లు చేపడుతున్నారని రైతుకూలీ సంఘం (ఆం.ప్ర) రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ అన్నారు. గిరిజనులపై జరుగుతున్న దోపిడీ, పీడనలు అంతమవ్వాలని దున్నేవాడికే భూమి అనే నినాదంతో జరిగిన శ్రీకాకుళ గిరిజన రైతాంగ పోరాటంలో భూస్వాముల దొంగ కాల్పుల్లో మరణించిన తొలి అమరులు కామ్రేడ్స్ కోరన్న, మంగన్నలకు అనేక భూ పోరాటాలలో అమరులైన వీరులందరికీ నివాళులర్పిస్తూ శుక్రవారం కొత్త రోడ్డు వద్ద ఉన్న అమరుల స్తూపం వద్ద రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) జిల్లా కార్యదర్శి తాండ్ర అరుణ జండా ఆవిష్కరణ చేసి, అధ్యక్షత వహించి సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సింహాద్రి ఝాన్సీ మాట్లాడుతూ 1967 నాటి గిరిజనుల పరిస్థితిని తరువాత సంఘం ఇచ్చిన చైతన్యంతో వాళ్లు ఏ విధంగా పోరాడారు అనే విషయాన్ని గుర్తు చేశారు. ఈ ఉద్యమ ఫలితంగా భూమి సమస్య ఎజెండా మీదకు వచ్చిందని దీనివలన భూసంస్కరణవమల చట్టం, గరీబి హటావో, ఆదివాసీల భూముల రక్షణ కోసం 1/70 చట్టం, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ), గిరిజన కార్పొరేషన్ (జిసిసి), సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ వచ్చాయన్నారు. పాలకులు ఈ ప్రాంతానికి నష్టం కలిగించే కార్గో ఎయిర్పోర్ట్ లు, కోస్టల్ కారిడార్ లు, బల్క్ డ్రగ్స్ పార్కు కొవ్వాడలో అణు విద్యుత్ కేంద్రం, వెన్నెల వలస థర్మల్ విద్యుత్ కేంద్రం వంటి వాటిని ఏర్పాటు చేస్తున్నారని వీటి కోసం తరతరాలుగా భూమిపై ఆధారపడి జీవిస్తున్న రైతులు, గిరిజనుల నుంచి బలవంతపు భూసేకరణలు చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఈ ప్రక్రియను వెంటనే ఆపాలన్నారు. ఇంతకుముందు తుపానులలో సరిగ్గా నష్టపరిహారం ఇవ్వకుండా ప్రభుత్వాలు రైతులను అన్యాయం చేశాయని ఇప్పుడు ఒక గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని తుఫాన్ కు దెబ్బతిన్న అన్ని రకాల పంటలను సర్వే చేసి నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఏఐఎఫ్టీయూ(న్యూ) రాష్ట్ర అధ్యక్షులు గణేష్ పండా మాట్లాడుతూ ఉత్తరాంధ్రలోని వ్యవసాయ ఆధారిత పరిశ్రమలైన జూట్, సుగర్ మిల్లులను మూసేస్తూ, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ వంటి వాటిని ప్రైవేట్ పరం చేస్తూ చదువుకున్న యువతకు ఉపాధి లేకుండా ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. మరోవైపు 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని, కార్మికులకు 13 గంటల పని దినాన్ని చట్టబద్ధం చేసి కార్మికులను దోపిడీ చేసుకోవడానికి కార్పొరేట్ కంపెనీలకు సహకరిస్తున్నాయన్నారు. ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా అందరూ పోరాడాలని పిలుపు నిచ్చారు. రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) రాష్ట్ర కార్యదర్శి దంతులూరి వర్మ మాట్లాడుతూ ఈ జిల్లాకు కావలసినన్ని నీటి వనరులు ఉన్నప్పటికీ కూడా వ్యవసాయానికి నీటిని ఉపయోగించు కోవడం నేటికీ చేతకావట్లేదని, మెజారిటీ వ్యవసాయం ఇప్పటికీ వర్షాధారం పైన ఆధారపడి ఉందన్నారు. ఈ ప్రాంతం వెనుకబడటానికి కారణం అదేనని కానీ ప్రభుత్వాలు ఈ సమస్యను పరిష్కరించడం లేదని విమర్శించారు. పాత శ్రీకాకుళం జిల్లాలో 270 గిరిజన గ్రామాలను ఇప్పటికి కూడా ఐదో షెడ్యూల్ గ్రామాలుగా చేర్చలేదని సీతంపేట ఐటీడీఏ పార్వతీపురం మన్యం జిల్లాలో ఉండటంతో శ్రీకాకుళం జిల్లాకు ప్రస్తుతం ఐటీడీఏ లేదని, ఈ జిల్లాకు ఐటీడీఏని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భానుమూర్తి , ప్రజాసాహితి వర్కింగ్ ఎడిటర్ పివిస్. నాగరాజు, రైతుకూలీ సంఘం కార్యవర్గ సభ్యులు పి. శ్రీనునాయుడు, జిల్లా అధ్యక్షులు పోలారావు, జిల్లా కమిటీ నాయకులు కృష్ణారావు, లక్ష్మీనారాయణ, స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర కమిటీ సభ్యురాలు తవిటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికలో సత్తా చాటిన ఐతం విద్యార్థి

33.3 లక్షల వార్షిక వేతన ప్యాకేజీ!

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలోని ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ విద్యార్థి తమ ప్రతిభతో మరోసారి కీర్తిపతాకాన్ని ఎగురవేశారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన దిగ్గజ ఐటీ సంస్థ సర్వీస్‌నౌ నిర్వహించిన తాజా ప్రాంగణ నియామకాల్లో, కంప్యూటర్ సైన్స్ అండ్ డేటా సైన్స్ విభాగానికి చెందిన విద్యార్థి ఎంఎవి కె.రాఘవన్ ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థి ప్రారంభ వార్షిక వేతనం రూ.15.6 లక్షలు కాగా, అదనంగా రూ.17.74 లక్షల విలువైన షేర్లు పొందారు. అలాగే, చివరి సెమిస్టరులో రూ.60,000 వేతనంతో కూడిన ఆరు నెలల ఇంటర్న్‌షిప్ అవకాశం కూడా లభించింది. ఈ మూడు భాగాల సమ్మేళనంగా రాఘవన్ మొత్తం రూ.33.3 లక్షల వేతన అవకాశాన్ని పొందారని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి. నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ సర్వీస్‌నౌ వంటి ప్రతిష్టాత్మక సంస్థకు ఐతం విద్యార్థి ఎంపిక కావడం కళాశాల విద్యా ప్రమాణాలు, శిక్షణా విధానాలు, మరియు అధ్యాపకుల అంకితభావానికి నిదర్శనం అని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డా. ఎఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈ విజయం విద్యార్థుల కృషి, సాంకేతిక నైపుణ్యం, మరియు వ్యక్తిత్వాభివృద్ధి శిక్షణల ఫలితమని, ఇది విద్యార్థుల కెరీర్‌లో బలమైన మొదటి అడుగుగా నిలుస్తుందని తెలిపారు. ఈ నియామక విజయానికి సీఎస్‌డీ విభాగాధిపతి డా. టి. నరేష్, ప్లేస్‌మెంట్ డీన్ డా. ఎం. సంతోష్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ హెడ్ డా. వి.వి.వి.ఎస్.ఎస్.పి.ఎస్. శ్రీకాంత్ కీలక పాత్ర పోషించారు. కోడింగ్ వర్క్‌షాప్‌లు, సమూహ చర్చలు, అభ్యాస ఇంటర్వ్యూ సెషన్‌లు వంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల విజయానికి దోహదపడ్డారని ఆయన తెలిపారు. విద్యార్థుల ఎంపికలలో భాగంగా సంబంధిత విభాగాలకు చెందిన బోధన మరియు బోధనేతర సిబ్బంది సమిష్టి కృషి చేసినందుకు యాజమాన్యం వారిని అభినందించింది. ఇలాంటి ప్రతిష్టాత్మక సంస్థలకు విద్యార్థులు ఎంపిక కావడం ఐతం ప్లేస్‌మెంట్ చరిత్రలో మరో మైలురాయిగా నిలుస్తుందని ప్రశంసించారు. ఎంపికైన విద్యార్థి రాఘవన్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కళాశాల ప్రతిష్టాత్మక సంస్థలతో ప్రాంగణ ఎంపికలు నిర్వహించడం, విద్యార్థులను సమయాత్తం చేయడం వంటి విషయాల్లో ఐతం యాజమాన్యం చేస్తున్న కృషి అప్రతిమం. ఈ మద్దతును ఎప్పటికీ మర్చిపోలేము అని కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రముఖ ఐటీ సంస్థల్లో ఐతం విద్యార్థులు నియామకాలు పొందడం విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేస్తోందని, ఈ ఏడాది హ్యుందాయ్, హెచ్సీఎల్, ట్రెసోల్, గ్లోబల్ గ్లోలాజిక్స్, టెససాల్వ్ సెమీకండక్టర్, పాల్‌టెక్ యూనిట్రింగ్, టెక్ ఎన్‌డీ మ్యాట్రిస్, ఇన్ఫోసిస్ వంటి ప్రముఖ సంస్థల్లో విద్యార్థులు ఇప్పటికే నియామకాలు పొందారని పేర్కొన్నారు. ఈ అత్యున్నత వేతన ప్యాకేజీతో కూడిన తాజా నియామకం ఈ విజయ పరంపరలో మరో గర్వకారణమైన మైలురాయిగా నిలిచిందని కళాశాల యాజమాన్యం ఆనందాన్ని వ్యక్తం చేసింది.

వైసీపీ రాష్ట్ర యువజన కార్యదర్శిగా కోత సతీష్

విశాలాంధ్ర - సంతబొమ్మాలి : రాష్ట్ర వైఎస్ ఆర్సిపి యువజన కార్య దర్శిగా, సంత బొమ్మాలి మండలం, కోటపాడు గ్రామానికి చెందిన కోత సతీష్ నియామకమయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నుంచి శుక్రవారం లేక అందిందని ఆయన తెలిపారు. పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించిన సతీష్ గతంలో మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. తనను రాష్ట్ర పార్టీ యువజన కార్యదర్శిగా నియామకం చేసేందుకు కృషి చేసిన, టెక్కలి నియోజకవర్గ వైయస్సార్సీపి ఇంచార్జ్ పేడాడ తిలక్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. సతీష్ నియామకం పట్ల మండలంలో కల వైఎస్ఆర్సిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

అన్ని విధాలా తుఫాన్ సమస్యను ఎదుర్కొన్న ప్రభుత్వం



విశాలాంధ్ర - కొత్తూరు : మండలం కేంద్రం కొత్తూరు లో మీడియా సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు మొంథా తుఫాన్ విపత్కర పరిస్తితిల్లో రాష్ట్రంలో ప్రాణ మరియు ఆస్తి నష్టం వాటిల్లకుండా కృసి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై ప్రతిపక్ష హొదాలేని ప్రతిపక్ష నేత అని చెప్పుకుంటున్న జగన్ రెడ్డి చేస్తున్న వ్యాక్యాలు హస్యస్పధం..అని టీడీపీ జిల్లా అధ్యక్షులు కలమాట అన్నారు.కొత్తూరు లొ మీడియా సమావేశం లొ అయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా బీభత్సమైన వర్షాలు, గాలులతో ప్రజలకు భయభ్రంతులకు గురిచేసేలా తుఫాన్ రానున్న సందర్భంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధునిక పరిజ్ఞానంతో కూడిన. ఆర్. టి. జ రియల్ టైం గవరన్స్ ద్వారా ఎప్పటికప్పుడు తుఫాన్ తీవ్రతను పరిశీలించి రాష్ట్ర నలుమూలలో ఉన్నటువంటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి సంబందిత అధికారులతో వెంటనే మాట్లాడి వారికీ కావలసిన ఏర్పాట్లును వెంటనే చేసి వరదల్లో చిక్కుకున్న ప్రజలకు పునరావాస కేంద్రాల్లో ప్రత్యేక వసతులు కల్పించి కంటికి రెప్పల రాష్ట్ర ప్రజలను కాపాడుకొనే నాయకుడు ఎవరన్న ఉన్నారంటే అది ఒక్క చంద్రబాబు గారే అలంటి వ్యక్తిపై బెంగుళూర్ ప్యాలెస్లో కుర్చీని ఉన్న జగన్మోహన్ రెడ్డి చేస్తున్న వ్యాక్యాలు రాష్ట్ర ప్రజలను సైతం హస్యస్పధంగా ఉన్నాయి. కూటమిలో భాగమైన జనసేన మరియు బిజెపి నాయకుల మరియు అధికారులతో కలసి రియల్ టైంలో రాత్రి, పగలు అని తేడ లేకుండా మొంథా తుఫాన్ యొక్క తీవ్రతను తీరం దాటే ప్రాంతాలను గమనించి ఎటువంటి ప్రాణ మరియు ఆస్తి నష్టాలు జరగకుండా కాపాడిన వ్యక్తీ చంద్రబాబు నాయుడు వర్షాల కారణంగా పాల ప్రాంతాల్లో నీటి మునిగిన వ్యయసాయలను కూడా పరిశీలించడం జరిగింది వారికీ అందించాల్సిన నష్టపరిహరం పైన కూడా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. పునరావాస కేంద్రంల్లో ఉన్న కుటుంబాలకు కూడా నిత్యావసర సరుకులు మరియు బియ్యంతో పటు 3 వేల రూపాయలు అందించింది. రాష్ట్రంలో ఏమి జరుగుతుందో అనే విషయాన్ని తెలుసుకోకుండా బెంగుళూర్ ప్యాలెస్లో కుర్చొని లేనిపోని వ్యాఖ్యలు చేయటం అమానుషమని,తప్పుడు వ్యాఖ్యలు మాట్లాడటం జగన్మోహన్ రెడ్డి మానుకోవాలని తెలిపారు.లి-మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంతుందని తెలిపారు.

భారత జాతి నిర్మాణంలో 'సర్దార్' సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర - నరసన్నపేట : భారతదేశ సమైక్యతకు, జాతి నిర్మాణంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, డా.పి.లత అన్నారు. శుక్రవారం రాష్ట్రీయ ఏకతా దివస్ సంధర్భంగా వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి, ఆమె నివాళులర్పించారు. అనంతరం ఏకతా దివస్ ర్యాలీలో విధ్యార్థులతో ఆమె పాల్గొన్నారు. అనంతరం ప్రిన్సిపాల్, లత మాట్లాడుతూ భారతదేశంలో ప్రజలందరినీ ఐక్యమత్యంగా ఉంచేందుకు ప్రముఖ పాత్ర వహించారని, విద్యార్థులు వల్లభాయ్ పటేల్‌ను ఆదర్శంగా తీసుకొని, తమ భావి జీవితాన్ని దేశ సమగ్రతకు ఉపకరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

కింజరాపు కుటుంబ సభ్యులను ప్రశ్నించిన జెడ్పీటిసి, డా.కృష్ణచైతన్య

విశాలాంధ్ర - నరసన్నపేట : వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాకు మీరు ఏమి చేశారని కింజరాపు కుటుంబ సభ్యులను పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణ చైతన్య ప్రశ్నించారు, శుక్రవారం మండలంలోని పారశెల్లి గ్రామంలో రచ్చబండ కార్యక్రమాన్ని వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ మూడు సార్లు శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందిన రామ్మోహన్ నాయుడు, రెండు సార్లు రాష్ట్ర మంత్రిగా ఉన్న కింజరాపు అచ్చెంనాయుడు శ్రీకాకుళం జిల్లాకు ఏమి అభివృద్ధి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, ఆరంగి మురళీధర్, వైసిపి నాయకులు, చింతు రామారావు, రాజాపు అప్పన్న, లుకులాపు రవికుమార్, బార్ల వేణుగోపాలరావు, సురంగి నర్సింగరావు, కనపల శేఖర్‌రావు, దండి జయప్రకాష్, నేతింటి రాజేశ్వరరావు, తమ్మిన తిరుమలరావు, పూలసారి అప్పన్న, మేడి కృష్ణ, సుందరాపురం, చిక్కాలవలస వైసిపి ప్రతినిధులు పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని వెలికితీసేందుకే యువజనోత్సవ పోటీలు

విశాలాంధ్ర - కవిటి : యువతలోని నైపుణ్యాలను వెలికితీసేందుకే యువజన ఉత్సవాల పోటీలని స్వామి వివేకానంద జయంతిని పురస్కరించు కుని దేశంలో యుజవనోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని ప్రిన్సిపాల్ కె.సింహాచలం అన్నారు. ఈ మేరకు శుక్రవారం కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువజన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో కవిత్వం, కథారచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. మండల స్థాయిలో కవిత్వంలో కె. రెడ్డి (కళ్యాణి జూనియర్ కళాశాల), కథా రచనలో సూరి భారతి (బిఎస్సార్ కళాశాల), మండల హర్షిని (కళ్యాణి), కె. రెడ్డి (కళ్యాణి), చిత్రలేఖనంలో చింటుపాడి ప్రథమ (జిజెసి), ద్వితీయ స్థానంలో ఎరిపల్లి ప్రమీల (జిజెసి), జోగి మహేంద్ర (జిజెసి) తృతీయ స్థానాలు సాధించారు. న్యాయ నిర్ణేతలుగా ఎల్ ఆనంద్, జె.పాపారావు, పి.హరి, జె.సుబ్బారావులు వ్యవహరించారు.